

# నీ బిడ్డానికో దండం! నీ దేవానికి సలాం!

శ్రీ పూడిపెద్ది వెంకటరమణయ్య

ఆతడొక మిషనరీ. రెవరెండు టామ్సను అతని పేరు. ఓమాదిరిగా ముసలాడని చెప్పొచ్చు. ఆ వెలితి వెలితి గడ్డం వెల వెల బోరుతూంది. ముఖకళకూడా పిడిచిన బట్ట లాగు – పొడిపొడిగా ముడతలు పడిపోయింది. ఒక్కడేనూ. వేలుపు పనిలోబడి పెండ్లాడడం మానేశాడు. ఆతడు చాలా మంచివాడు. చిన్ననవ్వు మొగం, ముందుకువంగి ఊగే నడకా టక్కు టిక్కు అడుగులూ, చేతిక్రింద పెద్ద టోపి, బల్లుల్లాటి తెల్లని వేళ్ళూ, పిల్లుల్లాటి తెల్లని చూపులూ, అతడు వస్తూ ఉంటే అందరిలోనూ మంచి సంచలనం కల్గించేవాడు.

పట్టణానికి కొంచెం దూరంగా ఒక బంజరును శాశ్వతపు కౌలుపొంది, దానిమీద ఒక చిన్న గుడీ, తానుండుటకు ఒక బంగళా మరి కొన్ని వెలుపలి ఇళ్ళూ కట్టుకొని స్థిరంగా మకాం చేసేడక్కడ. పేదవాళ్ళకు, అన్నం పెట్టించీ, కట్టుకుందికి గుడ్డలిచ్చీ, ఒప్పుకొన్న వాళ్ళకి మతం ఇచ్చీ, ఎప్పుడూ తీరుబాటులేని పనిసాగిస్తున్నాడు. అతడిని చూస్తే అందరికీ ప్రేమ. తిండిలేక మలామలా మాడిపోతూన్న మనదేశంలో, ధర్మచింత మానేసి తలుపులు మూసుకొన్న మనదేశంలో, ఈమాత్రం ఆదరణ ఊరికే పోనిస్తారా మనవాళ్ళు! దేవుడిమీద భక్తికాదు ఉండ్రాళ్ళమీద భక్తి. అక్కడ చిన్న క్రైస్తవ సంఘం ఏర్పడింది. మిస్సమ్మలూ, పండ్లపోడమ్మలూ, పూసేవు దొరలూ, కొంతసేపు దొరలూ లావవుతున్నారు. అందరకూ పంట్లాలు, అందరకూ జోళ్ళు – ఇంకేం కావాలి. అయితే వీరికి చదువు నేర్పాలి; మత పాఠాలు నేర్పాలి. వీళ్ళేమేమో అడుగుతూ ఉంటే, సమాధానాలు చెప్తూ ఉండాలి. పెండ్లి మానుకొన్న బ్రహ్మచారి దొరకూ, "అయం పటాటోపం" అయింది. పనిలావయిపోయింది. దినంలో 18 గంటలు పనిచేసినా ఎప్పటి పని అప్పుడు కాకుండా ఉంది. అందుకోసమని పాపం ఆ మిషనరీ దొర సీమవారికి వ్రాసుకున్నాడు.

ఖర్చువెచ్చాల చిట్టా ఆవర్జాలు ఒకటి రెండయినాయి. దైనిక నివేదిక పుస్తకం అయిదారు నిండు పుటలదాకా ప్రాకుతూంది. ఇవన్నీ తెలిసిన వాళ్ళు పేద శిష్యులలో లేరు. ఒకరిద్దరు అక్షరాస్యులుంటే వారివల్ల పని కాదు. కాబట్టి ఒకరిద్దరు గుమస్తాలను వేసుకుందికి అనుమతించవలసిందని అధికారులకు వ్రాసేడు.

ఒకటి రెండుసార్లు లీ ఉద్దేశం తన శిష్యులతో చెప్పేడు. ఒకటి రెండు పత్రికలలో "Wanted Clerks" అని ప్రకటనలు వేసేడు కూడాను. కూడు చల్లితే కాకులకు కొదవా?

పాపం! చూడండి! టామ్సనగారి ఎంత మంచి వాడోనూ? అయితేనేం మంచివాళ్ళకు మరీ వస్తాయి కష్టాలు——

ఆవేళ టామ్సనగారి 'టీత్రాగి హాలులో బల్ల దగ్గర పంకాక్రింద నిర్లక్ష్యంగా బయట చూస్తూ, ప్రేళ్ళసందున ఊదువత్తిలా పొగజీరలు క్రక్కుతూన్న హవానా పెద్దగా ఉంచి - నోటి పొగ పంకా గాలిలో చెల్లాచెదరయేటట్లు మెల్లగా విడుస్తూ ఆలోచనా నిమగ్నుడయి కూర్చున్నాడు.

చేరవేసి ఉన్న తలుపుమీద టక్కుటక్కుమని ఎవరో వ్రేలితోకొట్టిన చప్పుడయింది. "లోపల్లకు సంపాదించు" అన్నాడతడు.

"సార్ - టపాలు - వచ్చింది సార్! నాకు పెద్దది అయింది. సామియేలునూ, దావీదునూ, యోసేపునూ రమ్మనండిసార్, నలుగురుండాలి" అన్నాడు.

"హ్వాట్!" అంటూ టామ్సనుగారు ముగ్గురు శిష్యులనూ ఆబంగ్రాతు వెనుక పంపి దొరగారు తిరుగా కుర్చీలో కూర్చున్నారు. ఉండి ఉండి కిటికీలోనుండి పైకిచూస్తూ - అంతలోలేచి, ఓర్పు తక్కువగా పచారుచేస్తున్నాడు. గదంతా అలంగం తిరుగుతున్నాడు. ఏమిటీ వింత, వాళ్ళింకా టపాలు తీసుకురాలేదని ఆశ్చర్యపడి నడుమ నడుమ నిలచిపోయి త్రోవ చూస్తున్నాడు. మరి యిద్దరు శిష్యులను పంపేడు. వాళ్ళు రాలేదు. అక్కడ నిలచి అతడు టెలిఫోనులో పోస్టుమాస్టరును పిలిచి "ఏమిటి కథ?" అని అడిగేడు.

"టపాలు జాస్తీగా వచ్చింది. ఇంకా సార్టింగు అవుతూంది. సంచులింకా వస్తున్నాయి - మాట్లాడడాని కవకాశం లేదు. కాబట్టి నాకింక పనికాటంకం కలిగించవద్దని చెప్పిపోయాడు. ఒక గంటసేపు ఊరుకొని మరి నలుగురు శిష్యులను పోస్టాఫీసుకు పంపేడు. ఏందారి? ప్రక్క ఊరికి మతబోధనకు 6 గంటలకే వస్తానని తొలినాడే చెప్పి ఉన్నాడు. పోదామంటే టపాలు రాలేదు. వెళ్ళకపోతే మాటపద్దయిపోయి మర్నాడా ఊరి ప్రజలెన్ను నమ్మరేమో! బోనులో పులిలా గలా ఆ హాలులో తిరుగుతున్నాడు. వెళ్ళిన వాళ్ళే నమందు గురూ రాలేదు! చీకటి పడిపోతూంది. మైలు దూరానికి పైగా ఉంది పోస్టాఫీసు. తానే స్వంతంగా బైసికలు వేసుకొని బయల్దేరేడు. పోస్టాఫీసుచుట్టూ పదిగజాల దూరంలో పోలీసు జవానులు భుజాలమీద తుపాకులతో కాపలాకాస్తున్నారు. టామ్సను వారిని చూచి ఆశ్చర్యంతో మాన్పడి కొంత దిటవు తెచ్చుకొని "ఏమిటిది?" అన్నాడు.

పోలీసుజవాను సవినయంగా అతనికి సలాం చేసి వచ్చీరాని బొట్లేరుముక్కలతో, "టపాలు పోస్టాఫీసు పట్టలేదు, వీధులమీదా, కాంపౌండులోనూకూడా సంచులుపడేసి తెలుపుతున్నారు. ఇకనూ సార్టింగు అయిపోవచ్చిందనుకుంటాను. ఇవేళ మెయిలుకి రెండు బోగీబళ్ళెక్కువ తగిలించేరు. ఒక గంటలో ఎవరి టపాలు వారికిచ్చేస్తారు" అని బదులు చెప్పేడు.

టామ్సను తిరిగి బైసికిలెక్కి బంగాళాకు వెళిపోయాడు. ఏదే ఒక పత్రిక టపాలో

వేస్తే ఆరు నెలల నోటీసుంటేనేగాని సార్టర్లను తెచ్చుకోలేని పోస్టాఫీసు – అప్పుడందరు సార్టర్లను ఎలా సమకూర్చుకుందో.

స్పెషల్ మెయిలు! స్పెషలు – మెయిలు అన్నమాటలు పోస్టాఫీసునుండి వినబడుతూంది. సంత గోల్లుగా ఉంది అక్కడి సందడంతాను. చుట్టూ పెట్టిన గాసులైట్లు వెలుగు పట్టపగలు లాగుంది. పోస్టాఫీసులో ఉన్న ముద్రలన్నీ అన్ని చేతులలోనూ ధభీమంటే ధుభీమని తాండవిస్తున్నాయి. ఉత్తరాలు దొంతిపెట్టే చోకరాలే ఏబదిమందికి ఉన్నారు. ఎడ్రసులు చదివే వాళ్ళందరితో పనిని చెప్పినట్లు శ్వాసిస్తున్నారు. ఒక్కొక్కటే వేదపాఠశాల ఘోషలాగు వినబడుతూంది. సినిమాలోకెత్తి టాకీగా ఆనాటి పోస్టాఫీసు సందడి ప్రదర్శించవలసిందే! ఏమిటీ టపాలు? ఏమిటీ టపాలు? అని గవర్నరు మొదలు గార్డుదాకా అందరూ అడుగుతున్నారు. ఎవరికీ తెలియదు! ఒక ప్రాంతంనుండి గనా గనా హిందూదేశంలో అన్నిప్రాంతాలనుండీ వస్తున్నాయి సంచులు – ఇలాగు తెల్లవార్లూ జరుగుతూంది. ఉత్తరాల కొట్టీలవెనుక పోస్టాఫీసు మిడుతూ మిడుతూ చూస్తూంది.



బంగాళాలో ఉదయం కాఫీత్రాగి కుర్చీలో హావానాలో ఆలోచిస్తున్నాడు రైవరెండు టామ్సను. త్రోవలో దూరంగా టపాలుతో వస్తూన్న బంట్రోతు కబడ్డాడు. చప్పున చుట్ట పారేసి బల్లసవరించుకొని తిరుగా కూర్చొన్నాడు టపాలు చూచుకొని వీధిలోకి పోదామని. విధివశం అలాగున్నప్పుడతడేం చేస్తాడు. తానొకటి తలుస్తే దైవమొకటి చేస్తుంది. ఇది మనుష్యజాతికి దౌర్బల్యం.

ఒకడు ఇద్దరూ, ఇద్దరు పదిమంది, పాతికమంది చీమల బారులాగంపెరో నెత్తులమీద ఉత్తరాల కట్టలతో బంగాళాను ముట్టడిస్తున్నారు. ఏమిటిది! అని కంగారయిపోతున్నాడు రైవరెండు పోరిగారు. ఉత్తరాలతో బంగాళా నిండిపోయింది గుడి నిండిపోయింది – కాంపౌండు నిండిపోయింది _ టపాలెక్కడ దించడం? అన్న ప్రశ్నఘోష లావయిపోయింది. నౌకరుల

పొడవున కొట్టికొట్టెలు ఉత్తరాలకట్టలు. అన్నీ రెవరెండు టామ్సనుగారికే.

బంగళాలో ఉపిరాడక పైకి వచ్చేశాడా యన. ఆ ఉత్తరాల పర్వతాల వైపు దేవేంద్రుడిలాగు వేయికన్నులతో చూస్తున్నాడు. అతనికేమీ అర్థం కాలేదు. ఆతనికేం చెయ్యడమో తెలియక కేబిల్ మీద కేబిల్ సీమఅధికార్లకు పంపి ఉపాయ మడుగుతున్నాడు. జవాబులు చూచుకొని విసిగిపోతున్నాడు. అసలు భోగట్టా ఏమిటో చెప్పందే అధికార్లుమాత్రం ఏం ఉపాయం చెప్పగలరు?—వారు కొసకు విసిగి 'నీ మిషనరీ పని మాకు వద్దు వెళిపోరా' అని కొసకేబిలు వచ్చింది. రెండోకంటివాడితో చెప్పకుండా బ్రతుకు జీవుడా అనుకొని టామ్సను వెళ్ళిపోయాడానాడే స్టీమరెక్కి. నేటికి కూడా అక్కడా అక్కడా తిరిగి సీమ కూడా వస్తున్నాయి దిద్దుబాట్లతో అతని ఎడ్రసుకు ఉత్తరాలు.

ఈ ఉత్తరాలేమిటో మచ్చున కొకటి రెండు చూదామని బట్లరు – కవర్లు జంకుతూ విప్పేడు. ఇవి గుమస్తా నవుఖరీకి ధరఖాస్తులు! అవి బంజరు బైట పడేసి నిప్పంటించేడు. ఆ జ్వాలనేటికి ఆరలేదట ఊరిబైట బంజరుమీద!

పోష్టలు డిపార్టుమెంటుకు ఎన్నోవేలు నష్టం వచ్చిందట!

మిషన్ మాట చెప్పేవద్దు. నాటినుండి మన దేశానికి సీమ మిషనరీలు రావడం మానేసేరట కూడాను – ఔనూ!


చిరకాలమునుండి బాధించుచున్న మూత్ర వ్యాధులకును

శగ (గనేరియా) వ్యాధికిని క్రొత్తగా కనిపెట్టబడిన దివ్యౌషధము

గొనో కిల్లర్ (రిజిస్టరుబడ)

కృత్రిమములకు జాగ్రత్త "కోడి మార్కు"ను చూచి కొనుడు

ఈ ఔషధము ఇంగ్లీషు మందులను దేశీయ ఔషధములను పుచ్చుకొనినను గుణము కలుగనియెడలను, యింజక్షనులవలనను, వాక్సీనులవలనను గూడ లాభములేక పోయినయెడల, కడపటి ప్రయత్నముగా మా గొనోకిల్లరునుగూడ పుచ్చుకొని చూడుడు. మూత్రము ఝూరీగా వెడలును. మూత్రము పోవుచున్నపుడు కలుగు మంట తగ్గిపోవును. మూత్రనాళమునందలి వాపు తీసిపోవును. మూత్రము బొట్లుగా పడుట, మేహరోగమువలన మూత్రద్వారము నుండి పోవు తెలుపు, మూత్రద్వారముయొక్క వాపు, నరముల జబ్బు మున్నగు వ్యాధులన్నియును స్త్రీలకును పురుషులకునుగూడ గొనోకిల్లరువలన కుదురును. ఖరీదు 50 మాత్రలుగల సీసా రు. 3—0—0. కృత్రిమములు చూచి భ్రమజెందవలదు.

మా పుంజుమార్కు గమనింపుడు. వి. పి. చార్జీ ప్రత్యేకము. అడ్రెసు:—డాక్టరు డి. యన్. జస్సాని

Dr. D. N. JASANI, Girgaum Back Road, Bombay 4

గిర్‌గామ్ వెనుకరోడ్డు, బొంబాయి 4

Madras Agents:–DADHA & CO., Nainiappa Naick St., P. T., Madras